విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 21, నవంబరు 2024 | 8 పేజీలు

రోడ్డు విస్తరణకు ప్రణాళిక సిద్ధం చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజల సౌకర్యార్థం రోడ్డు విస్తరణ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్ మనోజ్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు బుధవారం నగర పర్యటనలో భాగంగా పిఎఫ్ ఆఫీస్ వద్ద నుండి కలెక్టరేట్ వరకు ఇంజనీరింగ్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. అందులో భాగంగా ఆ ప్రాంతం నందు ఉన్నటువంటి ఆక్రమ ణలు అన్నిటిని కూడా తొలగించు విధంగా చర్యలు తీసుకోవాలని -5లో

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాటం

వార్డు సచివాలయాల వద్ద ఆందోళనలో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీ పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇచ్చే వరకు పోరాటం ఉధృతం చేస్తామని బుధవారం స్థానిక మూడవ డివిజన్ సచివాలయం వద్ద జరిగిన ఆందోళనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వడం జరిగింది. ఆయా ఇళ్లస్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యంకాని ప్రాంతాలలో కేటాయించడం జరిగింది. అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్లస్థలాలు చూపలేదు. ప్రభుత్వం ఇచ్చే 1 సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లింది. కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్లపట్టాలు యిచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలపట్ల సుముఖత చూపలేదు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం రూ.1,80,000/-లు మాత్రమే ప్రకటించారు. ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తిచేయలేమని పేదలెవ్వరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదు. వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు, పట్టాలు నిరుపయోగంగా మారాయి. ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ముఖ్యమంత్రి అదేవిధంగా హామీ ఇస్తూ, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగింది. ఇంటి స్థలాల కేటాయింపుపట్ల చంద్రబాబు గారి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే. సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా రూ. 5 లక్షలకు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలి. ఇప్పటికే పట్టణాల్లో 1 సెంటు -2లో

సమస్యల పరిష్కారానికే

అధిక ప్రాధాన్యత

ఆధార్ కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలి : కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మండల పరిధిలో పిజిఆర్ఎస్ సీఎంఓ నుంచి అందిన ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి అత్యంత ప్రాధాన్యతతో నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మండల అధికారులను ఆదేశించారు. బుధవారం లక్కిరెడ్డిపల్లె మండలాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో... పీజీఆర్ఎస్, మ్యుటేష న్లు, చుక్కల భూములు, ఇతర రెవెన్యూ సేవలు, అపార్ ఐడి జనరే షన్, హౌసింగ్ జియో ట్యాగింగ్, బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింక్ తదితర అంశాలలో రెవెన్యూ అధికారులతో మరియు ఎంపీడీఓ కార్యాల య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి తీసుకోవా ల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, పీజీఆర్ఎస్ దరఖాస్తులను గుణాత్మకంగా పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే అన్ని రెవిన్యూ సేవల అంశాల్లో కాలపరిమితిలోగా పౌర సేవలు అందించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో లక్కిరెడ్డిపల్లె ప్రగతి -2లో

భూసేకరణ భూమును పరిశీలించిన జేసీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బెంగుళూరు- అనంతపురం వయా శింగరాయకొండ మీదుగా అమరావతికి నూతనంగా మంజూరైన "సిక్స్ వే",ఎన్ హెచ్167బి. జాతీయ రహదారుల నిర్మాణం భూసేకరణ లో జరిగిన అక్రమాలపై, జరుగుతున్న పనులను బుధవారం కడప జిల్లా జాయింట్ కలెక్టర్ అతిధి సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె నేరుగా భాదితులను విచారించా రు.పోరుమా మిళ్ల మండలంబొప్పా పురం, చెన్నారెడ్డిపేట, పేరమ్మగారిపల్లి, బ్రహ్మంగారి మఠం మండలంలోని ముడుమాల, వెంకటాపురం ప్రాంతాల్లో రోడ్డు పనులు తనిఖీ చేశారు.జాతీయరహదారి నిర్మాణంలో భూములు మావి కోల్పోతే సిద్దు గురివిరెడ్డికి ఏవిధంగా నష్టపరిహారం ఇస్తారని, కనీసం అధికారులు మాకు చెప్పలేదని రైతులు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. మరి కొందరు మాభూములకు నష్ట పరిహారం చెల్లించలేదని, దళారులు ఏది చెబితే అది రాస్తున్నారని పిర్యాదు చేశారు. దీంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాఎందుకు చేశారని, వారికి నష్టపోయిన వివరాలు నాకు పంపితే నష్టపరిహారం మంజూరు చేయిస్తామన్నారు. పంటలు సాగు చేసుకోవాల్సిన -5లో

పేరుకే రాజంపేట

- అభివృద్ధికి ఆమడ దూరం.!
- ప్రభుత్వాలు మారుతున్నా.. ప్రగతి నామమాత్రమే..
- పరిశ్రమలు లేక వలసబాట పడుతున్న నిరుద్యోగులు
- ఇకనైనా రాజంపేట పై సీఎం ప్రత్యేక దృష్టి సారించేనా..

విశాలాంధ్ర -రాజంపేట: పేరుకే రాజం పేట.. అభివృద్ధిలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందనంగా పరిస్థితి నెల కొంది. గత పది సంవత్సరాల నుండి రాష్ట్రం లో ప్రభుత్వా లు మారుతు న్నా యి కానీ రాజం పేట అభివృద్ధి మాత్రం జరగ లేదు. దీనికి ప్రధాన కారణం నేతల వైఫల్యం అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ కేంద్రంలో అన్ని వనరులు ఉన్నప్పటికీ వాటిని వినియోగించి అభివృద్ధి పథంలో తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నా యన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా పార్లమెంట్ కేంద్రమైన రాజంపేటలో చుట్టుప్రక్కల భారీ పరిశ్రమలు లేక పోవడం ఒక ఎత్తు అయితే గత కొన్ని సంవత్సరాల నుండి నగర విస్తరణ జరగడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం పడకేసింది. అన్నమయ్య ప్రాజెక్టు నుండి పట్టణ ప్రజలకు త్రాగునీటిని అందించే పైపులు కూడా మరమ్మతులకు నోచుకోవడంతో అంతరాయం -2లో

పక్కా గృహాలకు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర -అట్లూరు: బద్వేల్ నియోజకవర్గం లో (పిఎంఏవై 2) ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో సొంత గూడు లేని నిరుపేదల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రజా నాయకుడు మంచూరు. సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సొంతిల్లు లేని వారికి గృహయోగం కల్పించాలని ఎన్డీఏ కూటమి ముందు కొచ్చిం దనీ పేద, బడుగు వర్గాల నుంచి రేషన్ కార్డ్, ఆధార్ పత్రా లు, బ్యాంక్ అకౌంట్, చరవాణి సంఖ్య, ఇంటి పట్టా ఆధారాలు సేకరిం చాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో స్థానిక గ్రామ సచివాలయాల దగ్గర కు వెళ్లి పక్కా గృహాలు లేని వారు ఈ నెల 30ఆఖరిలోపు అర్హులైన వారు ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.నియోజవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి కోరారు.

పశువులకు ఉచితంగా టీకాలు పంపిణీ

విశాలాంధ్ర - సుండుపల్లె: మండల పరిధిలోని మడితాడుపంచాయతీ కురవపల్లి గ్రామంలో జిల్లా పశు గణభివృద్ధి సంగం ఆధ్వర్యం లో జిల్లా పశు వైద్యాధికారి గుణశేఖర్ పెల్లై ఉచిత పశు గర్భకోశా చికత్స శిబిరాన్ని రైతులకు అవగాహనా సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి గుణశేఖర్ పెల్లై మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన కోరారు. ఈ పశు వైద్య శిబిరంలో 658 గొర్రెలకు నట్టల మందు నివారణ, 54 ఆవులు,12 గేదెలకు గర్భకోశ నివారణ చికిత్సలు,36 దూడలకు బృసిలోసిస్ వ్యాధి నివారణ టీకాలు అధించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఉప సంచలకులు డాక్టర్ డి.మాలకొండయ్య, కడప ఏ డి డి ఎల్,ఈ ఓ డాక్టర్ జి. రమేష్ అనంతపురం డి ఎల్ డి ఓ, ఈఓ డాక్టర్ సుధాకర్,కడప వీపీసీ డి డి డాక్టర్ రంగస్వామి,కడప డి ఎల్ డి ఏ , ఏడి డాక్టర్ రాజశేఖర్, సుండుపల్లి ఏ డి డాక్టర్ కె. విజయ కుమార్, సంబెపల్లి ఏడి, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా ఆఫీస్ ఎడి డాక్టర్. లోకేష్, డి డి ఆఫీస్ డాక్టర్ రవి కుమార్,కడప ఏడి డి ఎల్,డాక్టర్ శివరామి రెడ్డి,చిన్నమండెం డాక్టర్ గణేష్, సర్పం చ్, ఎంపీటీసీ, మండల పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆన్‌లైన్ రసీదు లేకుండా ఇసుకను తరలించరాదు : తాహాశిల్దార్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ఆన్లైన్ రసీదు లేకుండా ఇసుకను తరలించినచో సదరు టాక్టర్ యజమాని పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జమ్మలమడుగు తాహసిల్దార్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. మోరగుడి, పొన్నతోట, కన్నెల్లూరు, అంబ వరం, గొరిగనూరు, ధర్మాపురం, దానవులపాడు, దేవగుడి, సున్నపు రాళ్లపల్లి, పెద్దదండ్లూరు, సుగుమంచిపల్లె మరియు జమ్మలమడుగు పట్టణంలోని కోట వీధి తదితర స్ట్రీమ్ పాయింట్ ల నందు సంబంధిత సచివాలయ పరిధిలో మాత్రమే ఇసుకను ఆన్లైన్ యందు కానీ లేదా సచివాలయం ద్వారా గాని బుక్ చేసుకుని ఉచితంగా ఇసుకను పొందవచ్చు అని తెలిపారు. ప్రజలు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే స్థానిక అవసరాల కొరకు ఉచిత ఇసుక తీసుకుని వెళ్లాలన్నారు. ఆన్లైన్ వెబ్సైట్ లేదా సచివాలయము నందు ఇసుకను బుకింగ్ చేసుకుని రసీదును తీసుకుని వెళ్లాలన్నారు. ఈ రసీదును సంబంధిత గ్రామ పరిధిలోని స్ట్రీమ్ ల నందు డ్యూటీలో ఉన్న మహిళా పోలీస్, వెల్ఫేర్/ఎడ్యుకేషన్ అసిస్టెంట్ కు చూపించి కూలీలతో గాని లేక సొంతంగా మాత్రమే ఉచిత ఇసుకను తీసుకుని వెళ్లాలన్నారు. ఎద్దుల బండి లేదా ట్రాక్టర్ ద్వారా మాత్రమే ఉచిత ఇసుక రవాణాకు అనుమతి ఇచ్చామన్నారు.

... స్థలాలు ఇచ్చే వరకు పోరాటం

(మొదటి పేజీ తరువాయి) పట్టా ఉన్నవారు 2 సెంట్ల కొరకు, గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లకు పైబడి పట్టా ఉన్నవారు 3 సెంట్ల కొరకు దరఖాస్తులు చేయాలని, ఇళ్లస్థలాలు లేనివారు కొత్తగా తమ వ్యక్తిగత అర్జీలతో ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్య దర్శి కార్యదర్శి ఎన్ వెంకట శివ , ఈస్ట్ జోన్ కార్యదర్శి బి.శంకర్ నాయక్, ఈస్ట్ జోన్ సహాయ కార్యదర్శి సుబ్బరాయుడు, భాగ్యలక్ష్మి, గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బ్రహ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మల్లికార్జున, కుమారి, నర్సమ్మ ,రమణ, తదితరులు పాల్గొన్నారు.

పంట ధ్వంసంపై ఆర్డీఓకు ఫిర్యాదు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని చిత్రాజుపల్లె గ్రామానికి చెందిన వై.చిన్నబాలన్న అనే వ్యక్తి తాను సాగుచేసుకున్న శనగ పంటను చిలమకూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ధ్వంసం చేసినట్లు జమ్మలమడుగు ఆర్డీఓ సాయిశ్రీకి ఫిర్యాదు చేశారు. చిలమకూరు పొలంలోని సర్వే నెంబర్ 598/1లో 1.33 ఎకరాలు తనకు ఉందని తన పొలాన్ని గతంలో చిలమకూరు వ్యక్తి ఆక్రమించు కోవడం జరిగిందని తాజాగా ఈ పొలంలో తాను సాగుచేసిన శనగ పంటను సదరు వ్యక్తి దౌర్జన్యంగా తొలగించారని బాధితుడు తొలుత స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, టీడీపీ నియోజకవర్గ బాధ్యుడు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డిల దృష్టికితీసుకెళ్లడం తో పాటు ఆర్డీఓకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. తాను పేదవాడినని గత 40ఏళ్లుగా అనుభవంలో ఉన్నానని తన భూమిని ఇతను లాక్కోవడం ఏమిటని ఆయన రోదిస్తున్నారు. అధికారులు వాస్తవాలు పరిశీలించి తనకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

సమస్యల పరిష్కారానికే అధిక ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి) బాగుందని అధికారులను అభినందించారు. ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్స్, చుక్కల భూముల పరిశీలన తదితరాల్లో పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. మ్యుటేషన్స్ ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలన్నారు. హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్, ఆధార్ లింకేజీపై సంబంధిత అధికారులతో సమీక్షించి, పనుల్లో వేగం పెంచాలని, పురోగతిని మెరుగుపరచా లని ఆదేశించారు. మండలంలో గృహ నిర్మాణ పురోగతికి సంబంధించి పలు సూచనలు చేశారు. గ్రామాల వారీగా దశల వారీగా ఎల్ఎల్, బిబిఎల్, బిఎల్, ఆర్ఎల్, ఆర్సి స్థాయిల్లో సమీక్షించి, లబ్ధిదారు లను చైతన్యపరచడం ద్వారా పురోగతిని మెరుగుపరచాలని సూచించారు. ఎవరికైతే డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ లేక ఇంకనూ అపార్ ఐడి జనరేట్ కాలేదో... అలాంటి వారికి పంచాయతీ సెక్రటరీలు రికార్డు మేరకు లేట్ బర్త్ సర్టిఫికేట్ ఇవ్వాలి. ఒకవేళ రికార్డు లేకపోతే నాన్ అవైలబిలిటీ సర్టిఫికెట్ ఇచ్చి, వాళ్ల చేత లేట్ బర్త్ సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేయించాలి. వీఆర్వోలు లేట్ బర్త్ సర్టిఫికెట్ జారీ కొరకు నోటరీని అడగవద్దని కలెక్టర్ స్పష్టంగా పేర్కొన్నారు. ఎవరైనా నోటరీ అడిగినట్లు తమ దృష్టికి వస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ విద్యార్థి లేదా తల్లిదండ్రులు అపార్ ఐడి లేదా ఆధార్ దిద్దుబాట్లు పొందడంలో లేదా ఏ రకమైన సర్టిఫికేట్‌లను పొందడంలో ఇబ్బంది పడకూడదని సూచించారు. తహశీల్దార్, ఎంపిడిఒ, డిటిలు ప్రతిరోజూ ఆధార్ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.

సర్వే రాళ్లపై బొమ్మలు, చిత్రాలు త్వరితగతిన తొలగించండి: గత ప్రభుత్వ హయాంలో రీ సర్వేలో భాగంగా... సరిహద్దుల సర్వే రాళ్లపై ఉన్న చిత్రాల ను, అక్షరాలను పూర్తిగా తొలగించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం లక్కిరెడ్డిపల్లె మండలంలోని గుడ్ల వారిపల్లి గ్రామంలో సర్వే రాళ్లపై బొమ్మలు, చిత్రాలు చెరిపి వేసే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. మొత్తం మండలంలో ఎన్ని సర్వే రాళ్లు ఉన్నాయి, ఎంత శాతం పని పూర్తయిందని కలెక్టర్ ప్రశ్నించగా మొత్తం 13188 రాళ్లపై బొమ్మలు, చిత్రాలు ఉన్నాయని, ఇప్పటికి 1476 పూర్తి చేశామని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఒక్క రాయిని కూడా వదలకుండా త్వరితగతిన పని పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డ్వామా, హౌసింగ్, డిఆర్డిఎ పీడీలు వెంకటరత్నం, శివయ్య, సత్యనారాయణ, తహశీల్దార్, ఎంపీడీఓ, ఎంఈవో, హౌసింగ్ ఏఈ, డీటీలు, ఆర్ఐ, వీఆర్వోలు, సర్వేయర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

పేరుకే రాజంపేట

(మొదటి పేజీ తరువాయి) ఏర్పడిన ప్రతిసారి ఇబ్బందులు పడుతున్నారు. దీనిని బట్టి చూస్తే రాజంపేట ప్రగతి ఏమేరకు సూపర్ ఫాస్ట్ గా అభివృద్ధి చెందిందో పాలకులకే ఎరుక. గత వైసిపి ప్రభుత్వం కూడా రాజంపేట అభివృద్ధికి ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదని చెప్పడంలో సందేహం లేదు. కూటమి ప్రభుత్వ హయాంలోనైనా రాజంపేట అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశించారు. అయితే నేతల మధ్య సమన్వయం లేకపోవడంతో ఉన్న ఆశలు కూడా ఆవిరైపోతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటువంటి నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సమగ్ర అభివృద్ధి తో పాటు రాజంపేటపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో విజ్ఞప్తులు చేస్తున్నారు. దేశంలోనే రెండవ కువైట్ గా పిలవబడే రాజంపేట నియోజక వర్గ కేంద్రం అభివృద్ధిలో మాత్రం వెనుకబాటు తనంగానే ఉంది. ప్రధానంగా జిల్లాలో సహజ సిద్ధమైన వనరులు ఉన్నప్పటికీ ఆ వనరులను సద్వి నియోగం చేసుకోవడంలో ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ప్రతి ఎన్నికల్లోనూ రాజంపేట అభివృద్ధిని అన్నిరంగాల్లో చేస్తామని ప్రచారాలు నేతలు గుప్పిస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో ప్రభుత్వ భూములు విస్తారంగా ఉన్నప్పటికీ ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రవేటు పరంగా భారీ పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో జిల్లాలో నిరుద్యోగ సమస్య భారీగా పెరిగిపోయింది. దీంతో నిరుద్యోగులు ఇతర దేశాలు, రాష్ట్రాలకు పరుగులు తీస్తున్నారు. జిల్లాలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే నిరుద్యోగ సమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యే అవ కాశం ఉంటుంది. అదె విధంగా పరోక్షంగా కూడా వేలాది మందికి ఉపాధి కలుగుతుందని యువతి యువకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో నందలూరు మండలంలో ఆల్విన్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేశారు. అయితే కొన్ని కారణాల వల్ల ఫ్యాక్టరీ మూత పడిన విషయం తెలిసిందే. ఆల్విన్ ఫ్యాక్టరీ మళ్లీ ఏర్పాటు చేయాలని అనేకసార్లు ప్రజా సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి నప్పటికీ ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. 2019లో కురిసిన భారీ వర్షాలకు అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకు పోయి మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ప్రాజెక్టు నిర్మాణం పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాకను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దు తామని నేతల చెప్పిన హామీ నేటికీ నెరవేరలేదని ప్రజలు నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజంపేట అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు శాఖ గ్రంధాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా11వ తేదీ నుండి 20 వ తేదీ వరకు వివిధ స్కూళ్లలో నియమించిన ఆటల పోటీలు రైటింగ్ డ్రాయింగ్ కాంపిటీషన్ నందు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మైదుకూరు హై స్కూల్ హెచ్ఎం రామ్మోహన్ మరియు ఉపాధ్యాయులు చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహు మతులు ప్రధానం చేయడం జరిగినది.అని గ్రంథాలయ అధికారి కే శ్రీనివాస్ రావు తెలియజేశారు.

పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న చలపల్లి

విశాలాంధ్ర-పెద్దమండ్యెం : మండలంలో బండ్రెవ్ పంచాయతీ లోగల చదివే వాండ్ల పల్లి గ్రామం లో ఉన్నాయర్రం రెడ్డి రమేష్ రెడ్డి ప్రథమ పుత్రిక జ్ఞాపిక మొదటి పుట్టిన రోజు సందర్భంగా తంబళ్లపల్లి సీనియర్ బిజెపి నాయకులు చలపల్లి నరసింహ రెడ్డి చదివే వాండ్ల పల్లి లో జరిగే కార్యక్రమంలో పాల్గొని పుట్టిన రోజు శుభాకాంచలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యచ్చుడు లక్ష్మి నారాయణ తాండ మల్లే నాయక్ ప్రఖాష్ రెడ్డి తాట్మాకులపల్లి ప్రభాకర బాబురెడ్డి మరియు మండల క్టూటమి నాయకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ బద్వేల్ మున్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

I.A.No: 1269/2023

IN

O.S.No: 338/2023

నాగిరెడ్డి చిన్న వెంకట సుబ్బయ్య, తండ్రి లేటు సుబ్బారెడ్డి వయస్సు 40 సం॥ నివాసం ప్రభలవీడు గ్రామం, బి.కోడూరు మండలం, కడప జిల్లా.

– పిటిషినరు/వాది

Vs

1. వి.రామ్మోహన్ తండ్రి పాములయ్య వయస్సు 38 సం॥
2. అల్లూరి ప్రకాష్‌రావు తండ్రి సెపసయ్య వయస్సు 65 సం॥
3. కె.పుల్లయ్య తండ్రి దేవదాసు వయస్సు 40 సం॥ అందరి నివాసం ప్రభలవీడు గ్రామం, బి.కోడూరు మండలం, కడప జిల్లా

– రెస్పాండెంట్స్/ప్రతివాదులు 5,7,8

దిగువ షెడ్యూలు దాఖల ఆస్తి పైన ఎ.ఐ.నెం. 1269/2023 పిటిషన్‌లో ఆడ్ ఇంటీరియమ్ ఇంజక్షన్ మరియు దావాలో పర్మినెంటు ఇంజక్షన్ కోరుతూ పిటిషినరు/వాది 9 మందిపై దావా దాఖలు చేసినాడు. కావున పైన తెలిపిన 5,7,8 రెస్పాండెంట్స్/ప్రతివాదులు అయిన మీకు పై నెంబరు పిటిషన్ మరియు దావాలో ఏమైనా అభ్యంతరములు గానీ, అక్షేపణలు గాని ఉన్నయెడల 04-12-2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు మీరుగాని లేక మీ లాయరు ద్వారా పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షములో పిటిషను/దావా తీర్మానించబడును.

షెడ్యూలు: కడప జిల్లా, బద్వేలు సబ్ డిస్ట్రిక్ట్, బి.కోడూరు మండలం ప్రభలవీడు గ్రామ పొలము సర్వే నెం.472 విస్తీర్ణము ఎ.సి.3.22 సెంట్స్.

హద్దులు: తూర్పు: పిటిషినరు/వాది భూమి, పడమర: ఎల్.ఓబుల్‌రెడ్డి మరియు అతని భార్య భూమి, ఉత్తరం: ఎల్.ఓబుల్‌రెడ్డి మరియు అతని భర్య భూమి. దక్షిణం: సి.సుబ్బారెడ్డి భూమి.

//కోర్టు ఉత్తర్వుల మేరకు//

బి.పుష్పరాజు అద్వకేట్,
కమలాపురం, కడప జిల్లా

ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెరగాలి

విశాలాంధ్ర -సుండుపల్లి: మండలం ముడుంపాడు పంచాయతీ కందలవాండ్లపల్లిలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట సందర్భంగా కందలవాండ్లపల్లి ప్రజల ఆహ్వానం మేరకు రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెరగాలని,అప్పుడే సమాజం సన్మార్గంలో పయనిస్తుందన్నారు.

పందులను తరలించండి: కమిషనర్

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో విచ్చల విడిగా సంచరిస్తూ పలు రోడ్డు ప్రమాదాలకు, ప్రజల అనారోగ్యాల కు మూలకారణంగా నిలుస్తున్న పందులను వెంటనే బయటి ప్రాంతానికి తరలించాలని మున్సిపల్ కమీషనర్ శేషఫణి ఆదేశం చారు. ఈ మేరకు బుధవారం పందుల యజమానులతో ఆయన సమావేశం నిర్వహించారు. పలు దఫాలు గడువులు విధించి హెచ్చరించినప్పటికీ పందుల తరలింపు ప్రక్రియ ముందుకు సాగకపోవడంపై పట్టణ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు కమీషనర్ వాటి యజమానులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పుల్లయ్య కూడా పాల్గొన్నారు.

డిసెంబర్ చివరి నాటికి పక్కా గృహాలు నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

విశాలాంధ్ర - రామాపురం : వివిధ దశల్లో ఆగిపోయిన పక్కా గృహాల నిర్మాణాలు డిసెంబర్ చివరినాటికి పూర్తి చేసుకోవా లని హౌసింగ్ పీడీ సాంబశివయ్య తెలిపారు. మండలంలోని నల్లగుట్టపల్లి హౌసింగ్ లేఅవుట్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మంజూరైన పక్కా గృహాలు ఎల్ ఎల్ బిఎల్ బి ఎల్ ఆర్ ఎల్ ఆర్సి స్థాయిల్లో ఆగిపోయిన పక్క గృహాలు డిసెంబర్ చివరినాటికి నిర్మాణ పనులు చేసుకుంటే బిల్లులు అందజేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని త్వరగా నిర్మాణం పనులు పూర్తిచేసుకోవా లన్నారు. ఆయన వెంట హౌసింగ్ ఏఈ సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం : పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయం నందు భక్తులు సమర్పించుకున్న కానుకలను హుండీల రూపంలో లెక్కించగా వచ్చిన ఆదాయం రూ. 23 లక్షల 4వేల 108లతో పాటు బంగారు 9 గ్రాములు, వెండి 280 గ్రాములు వచ్చినట్లు అలాగే ఏడు హుండీలలో ఒకటిన్నర నెలకు వచ్చిన ఆదాయం అని ఆలయ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. బుధవారం వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో హుండీలు లెక్కించేందుకు జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, మల్లిఖార్జున భక్తుల మధ్య బహిరంగంగా హుండి లెక్కించగా 23 లక్షల 4 వేల 108 రూపాయలు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిగవంత మఠాధిపతులు కుమారులు రెండో భార్య కుమారులు, చెన్నూరు శ్రీనివాస గోవింద సమితి సభ్యులు, ఆంధ్ర ప్రగతి బ్యాంకు సిబ్బంది, అధికారులు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

రైతులకు సాగు సహాయం రూ.20వేలు అందించాలి

విశాలాంధ్ర-కడప రూరల్ :ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.మనోహర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టి.రామ్మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి పి.చంద్ర శేఖర్ రెడ్డి కలెక్టరేట్లో డిఆర్వో విశ్వేశ్వర నాయుడుకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా 20 వేల రూపాయల ను ఇస్తామని చెప్పి ఖరీఫ్ సీజన్ ముగిసినప్పటికీ రైతులకు అందివ్వలేదన్నారు. రబీ సీజన్లోనైనా రైతులకు సాగు సాయం అందివ్వాలని వారు డిమాండ్ చేశారు. ఇవాళ రైతాంగం ఖరీఫ్ సీజన్లో వేసిన పైరు వర్ష భాగంలో కొంతమంది రైతులు తమ పంటను వేయడం జరిగిందని అలాంటి వారికి ఇన్పుట్ సబ్సిడీ నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. రబీ సీజన్లో ఇచ్చిన రాయితీ శనగలు అవి కూడా సరిగా మొలకెత్తని పరిస్థితి ఉందని వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో మైలవరం మండ లం వద్దిరాల వద్ద ఎసిసి సిమెంట్ పరిశ్రమ 2006వ సంవత్సరంలో దాదా పు 2500 ఎకరాలు సిమెంటు పరిశ్రమ పెడతామని చెప్పి రైతుల వద్ద నుండి భూసేకరణ జరిపింది. అప్పటినుండి ఇప్పటివరకు పరిశ్రమ పెట్టక పోవడం తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. కావున తక్షణం సిమెంట్ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని యాజమాన్యాన్ని ఆదేశించవలసిందిగా కోరారు. జిల్లాలోని ప్రాజెక్టులలో నీరు ఉన్నప్పటికీ పంట కాలువలు లేక రైతులు తమ పొలాలకు నీరు అందించలేని పరిస్థితి ఉందని ప్రభుత్వం పంటకాల ను నిర్మించి రైతులకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరారు. కేసీ కెనాల్ ఆయకట్టు స్థిరీకరణకు రాజోలి రిజర్వాయర్ నిర్మాణం అత్యంత ఆవశ్య కం కావున రాజోలు రిజర్వాయర్ నిర్మించాలని కోరారు.

సుస్థిర పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర-వేంపల్లి: సుస్థిరపాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాసరెడ్డి తెలిపారు. వేంపల్లి లో కాంగ్రెస్ నాయకుడు సుబ్బరాయుడు కుమారుడిని బుధవారం పులివెందుల మండల సమన్వయకర్త రెడ్డి కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డితో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఎన్డీఏ ప్రభుత్వం. ఘోర వైఫల్యం చెందిందన్నారు అధికారం చేపట్టి నాలుగు నెలలు కావస్తున్న ఇంకా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని. నెరవేర్చ డానికి ఉత్సాహం కూడా చూపలేదని వారు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి విశేష ఆదరణ లభిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా పీసీసీ చీఫ్ షర్మిల రెడ్డి నాయకత్వం క్రమక్రమంగా బలపడుతోందన్నారు. 2029 నాటికి మరింత బలపడి అధికారం చేజిక్కించుకునే స్థాయికి వెళ్తామన్నారు. రాబోవు కాలంలో ప్రధానిగా రాహుల్ ను ముఖ్యమంత్రిగాషర్మిలా రెడ్డిని చూడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. ప్రజల ఆకాంక్ష తప్పకుండా నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మార్చి లోపల గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర- సిద్దవటం : మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో హౌసింగ్ గృహ నిర్మాణ పనులు వేగవంతం చేసే దిశగా అవగాహన కల్పించారు బుధవారం హౌసింగ్ పిడి రాజారత్నం హౌసింగ్ గృహ నిర్మాణ వాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో43 గృహాలు పూర్తి అయ్యాయని కొంతమంది గృహ నిర్మాణాలను అసంపూర్తిగా పనులు చేపట్టగా నిలిచి పోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు డ్వాక్రా గ్రూపుల ద్వారా గృహ నిర్మాణానికి కావలసిన లోన్ తీసుకొని త్వరగా పనులు చేపట్టాలని మార్చి లోపల నిర్మాణం పూర్తి కాకపోతే ప్రభుత్వం నుండి ఎటువంటి బిల్లులు మంజూరు కావని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ,చెన్నయ్య,సర్పంచ్ బాలాజీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్, సుబ్బరాయుడు, వర్క్ ఇన్స్పెక్టర్ సునీత గృహ నిర్మాణ వాసులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారిపై గుంతలకు మరమ్మతులు

కలెక్టర్ ఆదేశాలతో కదిలిన ఆర్ అండ్ బి అధికారులు

విశాలాంధ్ర -సుండుపల్లి: మండల కేంద్రంలోని రోడ్డుకిరువైపులా మురికి నీరు కెనరా బ్యాంక్ ఎదురుగా వచ్చి చేరి చెరువును తలపిస్తుందని అలాగే ఎగువ గుల్లావాళ్లపల్లి సమీపంలో సుండుపల్లె రాయచోటి ప్రధాన రహదారి రోడ్డు పొడై బావులను తలపిస్తున్నా గత కొన్ని నెలలుగా ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడంతో సోమవారం జిల్లా సర్వన్నతాధికారికి కూటమి ప్రభుత్వ బీజేపీ నాయకులు వినతిపత్రం ఇవ్వడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి ఈఈ సహదేవ రెడ్డి,ఏ ఈ కుమార్ బాబు, బుధవారం పరిశీలించి గుంతలలో నిలువున్న మురికి నీటిని తొలగించి మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు ఈ కార్యక్రమంలో రాజంపేట బి.జె.పి అసెంబ్లీ ఇంచార్జ్ జగదీష్ స్వామి, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాలేపాటి. శివరామ నాయు డు, మండల తెలుగు యువత అధ్యక్షులు మాలేపాటి. సురేష్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ అంబాసిడర్లకు సన్మానం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రపంచ టాయిలెట్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామ సచివాలయంలో గ్రామానికి చెందిన గ్రీన్అంబాసిడర్లను బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, ఈఓపిఆర్డీ రంతుల్లయ్య, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ రాజా రామ్మోహన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం గొల్లపల్లె ఇసుకరీచ్ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 15 ట్రాక్టర్లను సీజ్ చేసి తాసిల్దారు రమణమ్మకు అప్పగించినట్లు ఒంటిమిట్ట ఎస్ఐశివప్రసాద్ తెలిపారు ఉదయం 6 గంటల నుండి ఎంట్రీ సచివాలయం పాసులు తీసుకొని ఇసుక రవాణా చేయాల్సి ఉండగా తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి గొల్లపల్లె ఇసుక రీచ్ నుండి అక్రమంగాకడప ఇసుక నుతరలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట లోని గ్రంథాలయ అధికారి గత వారం రోజులుగా గ్రంథాలయ వారోత్సవ వేడుకలు వివిధ పాఠశాలల్లో నిర్వహిస్తూ విద్యార్థిని విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు, రంగవల్లి పోటీలు నిర్వహించి బుధవారం ముగింపు సమావేశం నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు రాజంపేట మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర రావు, మండల విద్యాశాధికారి రఘునాథ రాజు, సబ్ జైలు సూపరింటెంట్ మల్ రెడ్డి, ఫ్యూచర్ మైండ్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామానుజులు పాల్గొని ఫ్యూచర్ మైండ్స్ స్కూల్, సాయి విద్యాలయ హై స్కూల్,శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి ప్రసంగిస్తూ విద్యార్థులు అందరూ గ్రంథాలయం వచ్చి నాలెడ్జి పెంచుకోవాలని, ఏవైనా బుక్స్ ఇంటికి తీసుకువెళ్లాలంటే కేవలం 50/- రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాధికారి రఘునాథ్ రాజు , మున్సిపల్ కమీషనర్ నాగేశ్వరరావు, సబ్ జైలు సూపరింటెంట్ మల్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రామాపురం : మండల పరిధిలో పిజిఆర్ఎస్ మరియు సీఎంఓ నుంచి అందిన ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మండల అధికారులను ఆదేశించారు. బుధవారం రామాపురం మండలాన్ని జిల్లా కలెక్టర్ సందర్శిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో... పీజీఆర్ఎస్, మ్యుటేషన్లు, చుక్కల భూములు, ఇతర రెవెన్యూ సేవలు, అపార్ ఐడి జనరేషన్, హౌసింగ్ జియో ట్యాగింగ్, బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింక్ తదితర అంశాలలో రెవెన్యూ అధికారులతో మరియు ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, పీజీఆర్ఎస్ దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించాలని ఆదేశం చారు. రామాపురం మండలంలో అర్జీల పరిష్కారంలో ప్రగతి బాగుందని, అలాగే అన్ని రెవిన్యూ అంశాల్లో పెండింగ్‌లో లేరని, ఇలాగే కొనసాగించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ అభినందించారు. హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ పై సంబంధిత అధికారులతో సమీక్షించి, పనుల్లో వేగం పెంచాలని, పురోగతిని మెరుగుపరచాలని ఆదేశించారు. మండలంలో గృహ నిర్మాణ పురోగతికి సంబంధించి పలు సూచనలు చేశారు. మండ లం లోని సూర్యనారాయణ పురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణ లో గల అంగన్వాడీ ప్రీ ప్రైమరీ స్కూల్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కడప రాయచోటి ప్రధాన రహదారిలో... చిట్మూరు వద్ద ప్రధాన రహదారి నుంచి ఆదర్శ పాఠశాల వరకు రూ. 14లక్షలు అంచనాతో 315 మీటర్లు పొడవు 3.75 మీటర్లు వెడల్పుతో నిర్మాణం పూర్తి చేసుకున్న సిసి రహదారిని కలెక్టర్ పరిశీలించారు. రామాపురం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హాజరు పట్టిక రిజిస్టర్లను పరిశీలించారు. ఆస్పత్రిలో ఎంత మంది వైద్యులు, నర్సులు, సిబ్బంది ఉన్నారు, ఖాళీల వివరాలు, ఆసుపత్రికి ఎక్కువగా ఎలాంటి రోగులు వస్తున్నారు, మందులు స్టాక్ ఉన్నాయా, మందుల కొరత ఏమైనా ఉందా అని ఆరా తీశారు. రోగులందరికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డ్వామా, హౌసింగ్, డిఆర్డిఎ పీడీలు వెంకటరత్నం, శివయ్య, సత్యానారాయణ, తహశీల్దార్, ఎంపీడీఓ, ఎంఈవో, హౌసింగ్ ఏఈ, డీటీలు, ఆర్ఐ, వీఆర్వోలు, సర్వేయర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎంఈఓలు, పీహెచ్సీ డాక్టర్లు, నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ పరిధిలో వారంరోజుల పాటు నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. బాలల దినోత్సవం పురస్కరించుకుని ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. చదువుల ఆవశ్యకత, చిత్రలేఖనం పోటీలు, వకృత్వం తదితర పోటీలు నిర్వహించారు.

లింగాలలో...: లింగాలలో గ్రంథాలయ అధికారి జయమ్మ ఆధ్వర్యంలో వారంరోజుల పాటు నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ఘనంగా ముగి శాయి. గ్రంథాలయాలు, వాటి ప్రయోజనాలు తదితర అంశాలను వివరించారు. ఈ వారోత్సవాలకు సహకరించిన ప్రతిఒక్కరికీ జయమ్మ అభినందనలు తెలిపారు.

కోవరంగుట్టపల్లెలో: సింహాద్రిపురం మండలం కోవరం గుట్ట ప్రాథమిక పాఠశాల లో బుధ వారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి గంగాదేవి పర్యవేక్షణలో నిర్వహిం చిన గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా వివిధ రకాల పోటీలు నిర్వహించి ముగింపు రోజున విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అంగడి నాగేంద్ర, జేసునాథరెడ్డి, సుబ్బరాయుడు,, మారుతి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదుతో జీవితం ఆనందమయం

విశాలాంధ్ర- సిద్దవటం : టిడిపి సభ్యత్వ నమోదు తీసుకునేవారికి పలు లాభాలు చేకూరుతాయని వారి జీవితం బాగు పడుతుందని టిడిపి నేత కాడే చెంచయ్య నాయుడు తెలియ జేశారు. ఆయన బుధ వారం భాకరాపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ నియోజ కవర్గ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో లక్ష సభ్యత్వ నమోదు ప్రక్రియ కార్యక్రమం నియోజకవర్గ స్థాయిలో జరుగుతుం దన్నారు.రాష్ట్రంలో నియోజకవర్గం సభ్యత్వ నమోదు లో మూడో స్థానంలో ఉందన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర- గాలివీడు: గ్రంథాలయాలు విజ్ఞాన భాండా గారాలని వాటిని యువత, విద్యార్థులు వినియోగించుకుని విజ్ఞానవంతులు అవ్వాలని జిల్లా పరిషత్ బాలికోన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గేశ్వర్ రావ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభకు స్థానిక స్టేట్ బ్యాంక్ మేనేజర్ వసంత లక్ష్మీతో కలసి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. అనంతరం 50 విజేతలకు బహు మతులను ప్రదానం చేశారు. ఈకార్యక్ర మంలో రామచంద్రనాయక్, భానుశ్రీ, పాల్గొన్నారు.

సర్పంచ్ ను పరామర్శించిన రమణ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ను రంగసముద్రం ఎంపిటీసీ కలవకూరి రమణ పరామర్శించారు. కడప బాలాజీ హాస్పిటల్ నందు అపెండిసైటిస్ తో బాధపడుతూ సర్పంచ్ యనమల సుధాకర్ ఆపరేషన్ జరిగిన విషయం తెలిసిందే. దీంతో రంగసముద్రం ఎంపిటిసి కలవకూరి రమణ కడప హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించటం జరిగినది. ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జాతీయ 57వ గ్రంథాలయ వారోత్సవాలు బుధ వారం సీపీబ్రౌన్ గ్రంథాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ ముగింపు వేడుకలలో జిల్లా విద్యాశాఖాధికారి మీనాక్షి, ఆడిట్ అధికారి మంజులవాణి, సీపీబ్రౌన్ సంచాలకులు పార్వతి, సభాధ్యక్షులుగా ఇంటర్ విద్యా మండలి పూర్వ సంయుక్త కార్యదర్శి అలపాటి పిచ్చయ్య చౌదరి పాల్గొన్నారు. గ్రంథాలయాలు స్వాతంత్ర్య ఉద్యమంలో విజ్ఞాన కేంద్రాలు గా ప్రజలను చైతన్యవంతులను చేయడానికి ఎంతో దోహదపడ్డాయ న్నారు. గాడిచర్ల సర్వోత్తమరావు, వావిలాల గోపాలకృష్ణయ్య, అయ్యంకి వెంకటరమణయ్య వీరందరు గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొని గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రస్తుత సమాజంలో పిల్లలు మొబైల్ ఫోన్స్ కాకుండా పుస్తక పఠనంలో ఉండేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుత రోజుల్లో లైబ్రరీని విద్యార్థులందరు సందర్శిస్తూ వారి యొక్క మేధాశక్తిని పెంచుకోవాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి అమీరుద్దీన్, పవన్, బాబ్జి, సుబ్రమణ్యం, మనోహర్, శ్రీనివాసాచారి, రాంప్రతాప్, సుబ్బమ్మ, లైబ్రేరియన్ సురేష్, నవాబ్‌జాన్, జేమ్స్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాజీయే రాజమార్గం

విశాలాంధ్ర- నందలూరు : డిసెంబర్ 14 వ తేదీ న జరిగే జాతీయ లోక్ అదాలత్ సంబంధించి రాజీ పడదగిన క్రిమినల్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జ్యుడిషియల్ మ్యాజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ జె. నందిని పేర్కొ న్నారు. జాతీయ లోక్ అదాలత్ కు సంబంధిం చి నందలూరు కోర్టు పరిధిలో గల పోలీస్ అధికారులతో బుధవారం జడ్జి క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ జాతీయ లోక్ అదాలత్ సంబంధించి ప్రతిరోజు ప్రీ లోక్ అదాలత్ సిట్టింగులు నిర్వ హించబడును తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజంపేట రూరల్ సిఐ బివి రమణ, నందలూ రు, పెనగలూరు, ఎస్సైలు వెంకటేశ్వర్లు, పి రవి ప్రకాష్ రెడ్డి , పుల్లంపేట ఏ ఎస్ఐ పిచ్చయ్య, రాజంపేట ఎక్సైజ్ ఎస్సై సుధాకర్, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది, పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే టిడిపి లక్ష్యం

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమమే టిడిపి లక్ష్యమని మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు అన్నారు. బుధవారం రాజంపేట మండలం కూచివారిపల్లి గ్రామ పంచాయితీ వైబీఎన్ పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాజంపేట రూరల్ అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడుప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం నమోదులో రూ.లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం అందించడం జరుగుతుం దన్నారు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయా న్ని ఇప్పుడు రూ.5 లక్షలకు పెంచారన్నారు. అలాగే టీడీపీ సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజే అంత్యక్రియలకు రూ.10 వేలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బాసినేని వెంకటే శ్వర్లు నాయుడు, ఉపసర్పంచ్ ముల్ల గూరి మల్లికార్జున నాయు డు, సీనియర్ నాయకులు పోతు గుంట జయరామ య్య నాయు డు, సన్నపనేని సుబ్బ రాయుడు నాయుడు, సింగన వెంకటేశ్వర్లు నాయుడు, ముళ్ల గూరి నారాయణ నాయుడు, కమ్మ సంఘం అధ్యక్షులు శివన్నారా యణ చౌదరి,యూనిట్ ఇంచార్జ్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, బూత్ కన్వీనర్ గొల్లపూటి బాల సుబ్రహ్మణ్యం నాయుడు, చెప్పలి కేశవ, రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ బాసినేని రెడ్డయ్య నాయుడు, పోతుగుంట నాగేశ్వర్ నాయుడు, నంబూరు రాజశేఖర్ నాయుడు, దగ్గుపాటి రాజా, బాసినేని సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణతో అధిక దిగుబడి

విశాలాంధ్ర-తొండూరు: సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం ఎండీ డాక్టర్ శశికళ అన్నారు. తొండూరు మండలంలోని ఇనగలూరు, తుమ్మలపల్లె, కృష్ణంగారిపల్లె గ్రామాలల్లో వ్యవసాయాధికారి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన పొలంబడి కార్యక్ర మంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు సస్యరక్ష చర్యల గురించి వివరిం చారు. అలాగే నీటి యాజమాన్య పద్దతులు, భూసార పరీక్షలు తదితర అంశాలను ఆమె రైతులకు విశదీకరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యంతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-నందలూరు : ప్రకృతి సేద్యం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకొని భూసారం పెంచుకోవచ్చని, తద్వారా మంచి దిగుబడులను పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ పేర్కొన్నారు. మండలం లోని లేబాక మంగమాంబాపురం గ్రామంలో బుధవారం పొలంపిలోస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పంటల బీమా గురించి రైతులకు తెలియజేశారు. రాజంపేట సహాయక వ్యవసాయ సంచాలకులు జి.రమేష్ బాబు మాట్లాడుతూ డ్రోన్ డెర్మ విరిడి సబ్సిడీ కి లభిస్తుందని, నువ్వులు కొత్త రకం కృషి విజ్ఞాన కేంద్రం కడప నందు లభించునని తెలిపారు. ఉద్యాన అధికారి జి.సురేష్ బాబు మాట్లాడుతూ మామిడిలో సమగ్ర సస్యరక్షణ విధానం గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి జి. మల్లికార్జున, జెడ్ బి ఎన్ ఎఫ్ సిబ్బంది ద్రవ జీవామృతం, ఘీజామృతం తయారీ విధానాన్ని రైతులకు డేమో ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఏపీ సి ఎన్ ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - వీరబల్లి : వీరబల్లి లైబ్రరీ లో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 14: 11 :24 నుండి 19:11:24 వరకు వారోత్సవాలలో భాగంగా వ్యాసరచన మరియు చిత్రలేకనం మరియు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది ఇఓపిఆర్డి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు జరపడం చాలా సంతోషంగా ఉంది పిల్లలు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదవాలి జ్ఞానవంతులు కావాలి చదువుకుని మంచి పొజిషన్లో ఉండాలి అన్నారు ఈ కార్యక్రమం లో గ్రంథాలయ ఇంచార్జ్ విజయలక్ష్మి వివేకానంద స్కూల్ యజమాని మధుసూదన్ పాల్గొన్నారు.

షర్మిలారెడ్డికి పొలికేక ఆహ్వానం

విశాలాంధ్ర–పులివెందుల: ప్రత్యేక రాయలసీమ రాష్ట్ర సాధన కోసం చేపట్టిన ఉద్యమంలో భాగంగా డిసెంబరులో తిరుపతి లో నిర్వహించే రాయల సీమ పొలికేక కార్యక్రమానికి ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డిని ఆహ్వానించినట్లు రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం కడపకు విచ్చేసిన షర్మిలారెడ్డికి ఉద్యమం గురించి వివరించా నన్నారు. ప్రత్యేక రాయలసీమ కోసం చేపట్టిన ఉద్యమానికి షర్మిలారెడ్డి మద్దతు ప్రకటించా రన్నారు. రాయలసీమ పొలికేక పట్ల ఆమె సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఆర్ఎస్ ప్రొద్దుటూరు అసెంబ్లీ ఇన్‌చార్జి ఖాదర్‌వలి పాల్గొన్నారు.

సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ముక్కా వరలక్ష్మి

విశాలాంధ్ర – రైల్వేకోడూరు: నియోజకవర్గంలోని ఓబులవారి పల్లి మండలం కొర్ల కుంట గేట్ ప్రాంతంలో సిఎం బలిజపల్లి గ్రామ వాస్తవ్యులు అముదాల సభాపతి అద్వర్యంలో ప్రజలకు అందుబాటులో మిని సూపర్ మార్కెట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నమయ్య డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి కొనియాడారు.సిఎం బలిజపల్లి గ్రామానికి చెందిన అముదాల సభాపతి ఆహ్వానం మేరకు బుధవారం ఉదయం అక్కడికి వెళ్లి రిబ్బన్ కట్ చేసి మిని సూపర్ మార్కెట్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణు గోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి, మహేంధర్ రెడ్డి, పిఎస్ వేణు, సాలవ రమణరాజు, అముదాల సభాపతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర – బ్రహ్మంగారిమఠం: మండ లంలోని పరిధిలోని రేకల కుంట పంచాయతీ సమీ పంలో జెడ్ కొత్తపల్లి టోలేట్ గేట్ వద్ద మైదుకూరు నుండి టూ వీలర్ బైక్ మీద బోయిన నారాయణ (54) తన అన్న కొడుకు పరమేశ్వర్ తన సొంత గ్రామానికి బి కోడూరు మండలం తుమ్మలపల్లె వస్తుండగా బద్వేల్ నుండి బొగ్గు లారీ మైదుకూరు వైపు వస్తుండడంతో టు వీలర్ బైక్ పై వస్తున్న వారిని ఢీకొట్టడంతో నారాయణ అనే వ్యక్తి అక్కడికక్కడ మృతి చెందాడు. ఆయన అన్న కొడుకు పరమేశ్వర్‌కు రెండు కాళ్ళు తీవ్రంగా దెబ్బతినడంతో 108 సాయం ద్వారా బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించి అక్కడి నుండి మెరుగైన చికిత్స కొరకు కడప రిమ్స్‌కు తరలించారు. సమాచారం అందుకున్న బ్రహ్మంగారిమఠం ఎస్సై చంద్రశేఖర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. కేసు నమోదు చేశారు.

...ప్రణాళిక సిద్ధం చేయండి

(మొదటి పేజీ తరువాయి) ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవా ల్సిం దిగా అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా రోడ్డు వైడెనింగ్ చేయుటకు తగిన ప్రణాళి కలను సిద్ధం చేయవలసిందిగా టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంజనీరిం గ్ అధికారులకు ఆదేశించారు. ఈ యొక్క ప్రక్రియలో ఆర్ అండ్ బి శాఖ అధికారుల తో కలిసి తగిన ప్రణాళికలను సిద్ధం చేయవలసిందిగా అధికారులకు సూచించా రు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రత్నరాజు, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రతాపరెడ్డి పాల్గొన్నారు

కిశోర బాలికలు ఆరోగ్యకరంగా ఎదగాలి : కలెక్టర్

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : కిశోర బాలికలు మానసికంగా, శారీరకంగా పరిపూర్ణ మహిళగా ఎదిగి తేనే.. అన్ని రకాలుగా ఆరోగ్యకరమైన భావితరాన్ని, సమాజాన్ని అందివ్వగలుగుతుందని... జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సభాభవన్ లో.. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "కిశోరీ వికాసం"పై నాలుగవ దశలో జిల్లా స్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమం (టీఓటీ) కు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్త్రీలలో బాలిక దశ నుండి మహిళ దశకు పరిణితి చెందే దశను.. కిశోరీ బాలికలుగా పరిగణించడం జరిగింది. ఈ వయసులో బాలికల్లో శారీరకంగా, మానసికంగా, సామాజికంగా అనేక మార్పులను ఎదుర్కొనవల్సి ఉంటుంది. కిశోరి బాలికలు అన్ని రకాలుగా ఆరోగ్యకరంగా ఉంటేనే.. మహిళ దశలో వారి నుండి అందే రేపటి తరం జెనరేషన్ కూడా అన్ని రకాలుగా ఆరోగ్యకరంగా ఉంటుందని, సమాజం కూడా ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు వారివారి పిల్లలకు మానవీయ, స్నేహపూర్వకంగా మెలుగుతూ.. విలువలను పెంపొందించేలా అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. కౌమార బాలికల రక్షణకు ఏమి చేయాలి ? అనే అంశాలను.. చిత్రాలు, సం దేశాలతో క్లుప్తంగా అర్ధమయ్యేలా పోస్టర్లను రూపొందించి ప్రచారం చేయాలన్నారు. అన్ని కళాశాలల్లో 15 ఏళ్ళు పైబడిన బాలికలు, మహిళలతో ఐదుగురు సభ్య లతో కూడిన కమిటీలను ఏర్పాటు చేయాలన్నా రు. బాలికల సంక్షేమం కోసం ప్రభుత్వం అమ లు చేస్తున్న అన్ని పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. అనంతరం దత్తత అంటే ఏమిటి ? దత్తతను చట్టబద్ధంగా ఎలా తీసుకోవాలి, కౌమార బాలికలు, బాలుర పట్ల కుటుంబం, సమాజం ఎలా వ్యవహరించాలి ? కౌమార బాలికలు సైబర్ నేరస్థుల వలలో పడకుండా.. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై మాస్టర్ ట్రైనర్లు.. క్షేత్ర స్థాయి శిక్షకుల కు పిపిటి ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఓబులమ్మ, ఐసిడిఎస్ ఆర్జేడీ రోహిణి, డిఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, డీఈవో మీనాక్షి, సోషల్ వేల్ఫేర్ డిడి సరస్వతీ, సఖి సిబ్బంది, ఎన్జీవో ప్రతినిధులు, ప్రత్యేక పబ్లిక్ ప్రాసికూటర్లు, సఖి, పాల్గొన్నారు.

మండల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆకేపాటి

విశాలాంధ్ర – వీరబల్లి : వీరబల్లె మండల కార్యాలయంలో ఎంపీపీ శ్రీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఈ కార్యక్రమంలో సభ్యులుతాటిగుంటపల్లి పల్లి సర్పంచి గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వం మంజూరుచేసే ఏ పథకం లొ నైనా ఎస్సీ ఎస్టీ బీసీ కులాలను దృష్టిలో పెట్టుకొని కులాల పరంగా విభజించి పంచాల్సిన అవసరం ఉంది అని అన్నారు ఉదాహరణకు గోకులం షెడ్లు గ్రామానికి నాలుగు ఐదు మంజూరు ఐతే అవి కొంతమందికే కేటాయించడం కాదాన్నారు.

డ్రమ్ సీడర్, రైతుల ఇన్సూరెన్సుపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర– బద్వేలు : బద్వేల్ నియోజకవర్గం లో గోపవరం మండలం, రాచాయ పేట రైతు సేవకేంద్రం నందు రైతులతో డ్రమ్ సీడర్, పంటల కు ఏ విదంగా ఇన్సూరెన్సు చేసుకోవాలని మండల వ్యవసా య అధికారి రామకృష్ణయ్య సదస్సు నిర్వహించడం జరిగింది , ఈ పంటనమోదు చేసుకుంటేనే మీకు పంటనమోదు పత్రం ఇవ్వడం జరుగుతుంది, ఈ పంట నమోదు అయితేనే మీకు పంటల భీమా ప్రీమియం చెల్లుంచుకోవాలి, అలాకాని యెడల మీరు పంటల భీమా కట్టిన కూడా ఉపయోగం ఉండదు, అంతే కాకుండా మీరు ఏ పంట వేస్తారో ఆ పంటను మాత్రమే ఈ పంటనమోదు చేసుకోవాలి ఎందుకు అంటే పై అధికారులు సూపర్ చెక్ చేసిన తర్వాత మాత్రమే మీకు అన్నివిధాలుగా ఉపయోగాలు ఉంటాయి, ప్రతి పంటకు ఒక ప్రీమియం ఉంటుంది అలాగే వరి పంటకు ఎకరాకు 630/- జొన్న పంటకు 315/- మినుములు 285/- పెసర 270/- నువ్వులు 180/- వేరుశనగ 480/-, ప్రొద్దుతిరుగుడు 300/- (ఎక రాకు) పంటరుణాలు తీసు కున్న రైతులు నేరుగా రుణాన్ని రెన్యూవల్ చేసుకోవడం వల్ల ప్రీమియం చెల్లిస్తారు, పంటరుణాలు లేని రైతులు సిఎస్ సి సెంటర్ ద్వారా ప్రీమియం చెల్లించవచ్చు, అలాగే డ్రమ్ సీడర్ పద్దతి లొ వరి నాటుకుంటే పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ దిశగా రైతులు అడుగులు వేయవచ్చు, 8-12 కేజీ ల విత్తనాన్ని ఉపయోగించాలి, నాటు, కలుపు ఖర్చులు తగ్గించవచ్చు అని తెలియజేసారు, ఈ కార్యక్రమం లొ వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య, విజయ్, సుబ్బయ్య పాల్గొన్నారు.

భూసేకరణ భూములను పరిశీలించిన జేసీ

(మొదటి పేజీ తరువాయి) వ్యవ సాయ భూములు ఇంటి స్థలాలకు ఎలా కేటాయించారని తహశీల్దార్ పై మండిపడ్డారు. చెన్నారెడ్డిపేట దగ్గర ఓ వ్యవసాయ భూమి ఇంటి ప్లాట్ లు వేసి జాతీయ రహదారి నిర్మాణం లో పోయాయని నష్ట పరిహారం చెల్లించలేదని యజమా ని జాయింట్ కలెక్టర్ కు విన్నవించ గా వ్యవసాయ పొలాల్లో ఇంటిప్లాట్లు వేశారని తహశీల్దార్ ను అడిగారు. దీంతో నాది ఒక్కటే గాదని పోరు మామిళ్ల పట్టణం అంత ఇలానేచేస్తు న్నారని చెప్పడంతో ఆవెుసహనం వ్యక్తం చేశారు. జాతీయ రహదారి లో భూములు కోల్పోయిన వారందరికీ ఏ సమస్యలు వచ్చిన పరిష్క రించి నష్టపరిహారం అందించి న్యాయం చేస్తామన్నారు. భూములు కోల్పోయిన లబ్ధిదారులకు నేరుగా నష్టపరిహారం చెల్లించాలని, దళారులను దరిచేరనివ్వరాదని, అలా దళారులు వస్తే వారిని నేరుగా జైలుకు పంపుతామన్నారు. బాధితులందరికి నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుం టామని తెలి పారు. రంగసముద్రం రెవెన్యూ పొలంలో సర్వే నెంబర్ 1185/1లో జాతీ య రహదారి నిర్మాణంలో భూమి కోల్పోయిన మాకు హైకోర్టు ఉత్త ర్వుల మేరకు నష్టపరిహారం చెల్లించాలని ఈరి గురమ్మ అలియాస్ తెరేసమ్మ ఇచ్చిన అర్జీని,హై కోర్టు ఉత్తర్వులను అందించగా ఉత్తర్వులను పరిశీలిం చి నష్టపరి హారం అందించేందుకు నివేదికను నాకు పంపమని జాయింట్ కలెక్టర్ బద్వేలు ఆర్డీఓ చంద్రమో హన్ ను ఆదేశిం చారు. మాకు అధికారులు తీరని అన్యాయం వహిస్తు న్నారని తమరైన మాకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు. వారం రోజుల్లో నివేదిక తీసుకుని నష్టపరి హారం అందించేందుకు కృషి చేస్తా మన్నారు. ఈ కార్య క్రమంలో బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్, తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.ఐ సుధాకర్ రెడ్డి, వీఆర్వోలు, సర్వేయర్లు, హైవే అథారిటీ అధికారులు, పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన మాజీ ఎంపీటీసీ

విశాలాంధ్ర–సంబేపల్లి : బుధవారం విజయవాడలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వారిని మోటకట్లకు చెందిన మాజీ ఎంపీటీసీ వంగిమల్ల శివ ప్రసాద్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది వారు గ్రామంలో ప్రధాన సమస్యలైన రోడ్లు మరియు డ్రైనేజీ త్రాగునీటి సమస్యల గురించి మంత్రితో చర్చించడం జరిగిందన్నా రు. వారు కూడా వీటి మీద సానుకూలంగా స్పందించరన్నారు త్వరితగతిన గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా తోడ్పాటు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఈ సంధర్భంగా అన్నారు మంత్రిని కలిసిన వారిలో గ్రామ టీడీపీ నాయకులు మల్లికార్జున రెడ్డి,మోహన్ రెడ్డి సాంబశివారెడ్డి ఉన్నారు.

పోటీతత్వంతోనే గుర్తింపు

విశాలాంధ్ర– సంబేపల్లి : విద్యార్థులు చిన్ననాటి నుండి ఇతరులతో పోటీపడి చదివినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని సంబేపల్లి పిఎస్ సబ్ ఇన్స్పెక్టర్ భక్తవత్సలం అన్నారు. బుధవారం ఉదయం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ మాట్లాడుతూ యువకులు, విద్యావంతులు, విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి అందుబాటులో ఉన్న గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చాలామంది విద్యార్థులు టీవీతోపాటు సోషల్ మీడియా విషవలయంలో చిక్కుకొని విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారన్నారు. అలా కాకుండా వారు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటి సాకారం కోసం క్రమశిక్షణతో నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం సంబేపల్లి బ్రాంచ్ గ్రంథాలయం రికార్డ్ అసిస్టెంట్ రెడ్డి శేఖర్ మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖనం, క్విజ్, క్రీడా పోటీలు నిర్వహించామన్నారు. అనంతరం ఈ పోటీలలో ప్రతిభ చూపిన పావని, ఆఫ్రా, జ్యోత్స్న, మానస, యశ్రిత, శరన్, ఉజ్వల్ నాయక్, ప్రణీత్, మస్తాన్, వెంకట జస్వంత్ లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శంకరయ్య, జీవశాస్త్ర ఉపాధ్యాయులు రెడ్డి శేఖర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంధాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు శాఖ గ్రంధాలయం నందు 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగిశాయి. ఈ సమావేశానికి మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చదువుల బాబు, రచయిత జింకా సుబ్రమణ్యం, రిటైర్డ్ హెచ్ఎం గోపినాథ్ రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ పద్మనాభ రెడ్డి, ఆర్‌టిపిపి ఇంజనీర్ ప్రభాకర్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ చాడ మునిరెడ్డి, రిటైర్డ్ జెవివి కన్వీనర్ చంద్రశేఖర్, శ్రీరాములు హాజరై గ్రంధాలయోద్యమ పితామహుడైన అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా చదువుల బాబు మాట్లాడుతూ విధ్యార్ధులు పుస్తకాలు చదవటం అలవాటు చేసుకోవాలని, భవిష్యత్తులో ఏ విధంగా పఠన సామర్ధ్యం చదవడం, స్వీయ రచన సామర్థ్యం అలవాటుచే చేసుకోవాలని అని తెలిపారు. జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ పుస్తకము నా నేస్తం ఎంతో ఉన్నతంగా ఎదిగేందుకు దోహదపడతాయని అన్నారు. పుస్తకాలు సిరులు అని అన్నారు. మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున మాట్లాడుతూ పూర్వ ఆదిమానవులకు పూర్వము లిపి లేదు కాబట్టి గురువులు చెప్పినది తాళపత్రాలు గ్రంధాలు చూసి మాత్రమే నేర్చుకునే వారు కానీ టెక్నాలజీ పెరగడం వల్ల విధ్యార్ధులకు ఒక గొప్ప అవకాశం వచ్చిందన్నారు. గ్రంధాలయానికి ఎంతో అవసరమైనటువంటి రూ.3500 విలువ గల పుస్తకాల రాక్‌ను రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మనాభ రెడ్డి గ్రంధాలయానికి డొనేట్ చేశారు. ఈ సంధర్భంగా గ్రంధాలయ అధికారి పద్మనాభ రెడ్డిని శాలువాతో సత్కరించి కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ పాఠకులు, పోటీలలో గెలుపొందిన విధ్యార్ధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి..మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం మోడంపల్లె జీవనజ్యోతి స్కూల్ వద్ద మురుగునీరు నిల్వ ఉండటం వలన ఆ ప్రాంతంలో రోడ్లు, కాలువల నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే బాలాజి నగర్-2వ వీధి వద్ద ఉన్న చెత్తాచెదారాలను తొలగించాలని, అలాగే మోడంపల్లి శేషాద్రినగర్ అపార్ట్‌మెంట్ వద్ద ఉన్న పేరుకు పోయిన చెత్తను తొలగించే పనులను పర్యవేక్షించారు. స్వయం సేవక్ వీధిలోని కాలువలో పేరుకు పోయిన చెత్తను తొలగించాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. కమీషనర్ వెంట ఇంజనీరింగ్ అధికారితో పాటు శానిటేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంధాలయ వారోత్సవాల్లో విజేతలకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరం బాలబాలికల గ్రంధాలయం ఆధ్వర్యంలో జరిగిన 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు బుధవారం ఘనంగా ముగి సాయి. ఈ ముగింపు కార్యక్రమంలో రామేశ్వరం మున్సిపల్ హైస్కూల్ హెడ్మాస్టర్ సత్య బాబు, వసంతపేట మున్సిపల్ హైస్కూల్ హెడ్మాస్టర్ సుజాతమ్మ, ఈశ్వర్ రెడ్డి నగర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల హెడ్మాస్టర్ డి.యన్ బేగం, రవీంద్ర స్కూలు హెడ్మాస్టరు యస్.ఖాదర్ వల్లి, రిటైర్డ్ హెడ్మాస్టర్ రాజశేఖర్ రాజులు గ్రంధాలయ ముగింపు కార్యక్రమంలో పాల్గొని విధ్యార్ధులకు గ్రంధాలయాల ఆవశ్యకతను గురించి తెలియజేశారు. వ్యాసరచన, చిత్రలేఖనం, పద్య పఠనం పోటీలలో విజేతలైన విధ్యార్ధులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, సర్టిఫికెట్లు, ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైమానిక దళఅధికారి వెంకటకొండయ్య,పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్లు ఇబ్రహీం సాహెబ్, రవిబాబు పాల్గొన్నారు.

డిప్యూటీ స్పీకర్‌ను కలిసిన క్షత్రియులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు:మాజీ ఎంపి, ప్రస్తుతం ఉండి శాసన సభ్యులు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు ను బుధవారం విజయవాడలో రైల్వేకోడూరు నియోజకవర్గ క్షత్రియులు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు సంగరాజు రవికుమార్ రాజు, శ్రీధర్ రాజు, ఆంజనేయరాజు, రమేష్ రాజు, శ్రీవాణి, సురేష్ రాజు, సుబ్రమణ్యంరాజు తదితరులు 50 మంది క్షత్రియులు శాసనసభ డిప్యూటీ స్పీకర్ కలసి శాలువా కప్పి పూలబొకె అందజేసి హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో పర్యటించాలని క్షత్రియులు డిప్యూటీ స్పీకర్‌ను ఆహ్వానించారు.సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా వస్తానని హామీ ఇచ్చారని రవికుమార్ రాజు పాత్రికేయులకు తెలిపారు.

కలెక్టర్ ఆదేశాలతో భూమి స్వాధీనం

విశాలాంధ్ర-రామసముద్రం: కలెక్టర్ ఆదేశాలతో భూమి స్వాదీనం చేసినట్లు తహసిల్దార్ నిర్మలాదేవి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలోని నారిగానిపల్లి గ్రామ రెవెన్యూ దాఖలా సర్వే నెంబర్ 218/1 పైకి 7 ఎకరాల 80 సెంట్లు పూరా విస్తీర్ణం ఉంది. అందులో 2 ఎకరాల 75 సెంట్లు భూమి 1995లో జగదబి వెంకటరమణ రాజుకు ప్రభుత్వం పట్టా ఇవ్వగా ఆయన మరణానంతరం ఆయన భార్య లక్ష్మమ్మ కు పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చినట్లు తెలిపారు. కానీ ఇదే సర్వే నెంబర్‌లో 1997లో జగదబి పార్వతమ్మకు కూడా పట్టా పాసు పుస్తకాలు ఇవ్వడం జరిగింది. ఇద్దరికి కూడా అప్పటి తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రాజు ఇచ్చినట్లు తెలుస్తోంది. కానీ ప్రభుత్వం లెక్కల ప్రకారం జగదబి వెంకటరమణ రాజు పేరున ఆయన మరణం తర్వాత ఆయన భార్యకు వున్నట్లు తెలిపారు. తర్వాత తహసిల్దార్ నిర్మలాదేవితో పార్వతమ్మ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి ఈ భూమిని మా కుటుంబమే సాగు చేస్తున్నాము. మేము ఈ భూమిని సాగు చేస్తున్నామనే మాకు అప్పటి తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రాజు పట్టా పాసుపుస్తకాలు ఇచ్చారని తెలిపారు. ఇంతవరకు ఎవరుకానీ ఈ భూమి మాది అని వచ్చిన వారే లేరని , మా తల్లి తండ్రికి మేము 9 మంది సంతానమని అందరూ ఈ భూమిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని పేర్కొన్నారు ఈభూమి మా దగ్గర నుంచి లాక్కుంటే మాకు మరణమే శరణ్యం అని ఈ భూమిని నమ్ముకుని గుట్టలు గుట్టలుగా వున్న భూమిని దాదాపు 12 లక్షల పైన ఖర్చుచేసి గుట్టను చదును చేసి బోరు డ్రిప్పు పైపులు అన్ని వేసి అప్పులు పాలై పోయామని మాకు రెండు నెలలు గడువు ఇచ్చినట్లయితే ఉన్న పంటనైనా ఒబ్బిడి చేసుకుంటామని తహసిల్దార్ నిర్మలాదేవిని ప్రాధేయపడ్డారు. తహసిల్దార్ తాను జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ రికార్డుల ప్రకారం వాస్తవాలను పరిశీలించి అర్జీదారులకు భూమి స్వాధీనం పరచినట్లు చెప్పారు.

గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలు లక్కిరెడ్డిపల్లిలోని మనీషా విద్యానికేతన్ హై స్కూల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మనీషా స్కూల్ డైరెక్టర్ షైని విద్యార్థులను ఉద్దేశించి గ్రంధాలయాల ప్రాముఖ్యతను వాటిని ఉపయోగించుకొనుట ద్వారా విద్యార్థుల మేధస్సు పెంపొందించుకొనుట, దినపత్రికలు చదువుట ద్వారా విద్యార్థులకు అవకాశాలు ఉన్నాయి అన్నారు. ప్రాపంచిక జ్ఞానాన్ని పెంపొందించుకొనుటకు చక్కటి అవకాశం గ్రంథాలయాలు కల్పిస్తున్నాయని కాబట్టి గ్రంథాలయాన్ని విద్యార్థులు అందరూ చక్కగా ఉపయోగించుకోవాలని గ్రంథాలయ ప్రాముఖ్యత గురించి వివరించారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భముగా గ్రంథాలయాధికారి సి. ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనము, వక్తృత్వము, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలైన వారికి ఈ ముగింపు వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించారు. పోటీల్లో అందరూ చక్కటి ప్రతిభను కనబరిచినందువలన పాల్గొన్న విద్యార్థులకు కన్సొలేషన్ బహుమతులను కూడా అందజేశారు. ఈ బహుమతులను మనీషా స్కూల్ కరస్పాండెంట్ చైతన్యరెడ్డి, డైరెక్టర్ షైనీ చేతుల మీదుగా అందించారు.

ముద్దాయిలు అరెస్ట్

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాది మంచాల వెంకటయ్య మృతుని తండ్రి చిన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు చాబోలు గ్రామం మర్రిపాడు మండలం నెల్లూరు జిల్లా. అను అతని చెల్లెలను మొదటి ముద్దాయి అయినా కృష్ణ ఇద్దరూ కుటుంబ విషయంలో విడిపోయి ఉండి, ఈ క్రమంలో రెండో ముద్దాయి అయిన చెప్పాలి దినేష్ వాళ్ల అమ్మతో వెంకటయ్య చనువుగా ఉన్నాడని పైన తెలిపిన ఇద్దరు ముద్దాయిలు సదరువిషయం మనసులో పెట్టుకొని 11.08,2024 పోతది బద్వేల్ టౌన్ లోని హెచ్పి పెట్రోల్ బంకు దగ్గర 13.08.2024వ తేది అబుసాపేట గ్రామంలో అతనిపై కత్తితోదాడి చేసి గాయాలు కలుగజేయగా సదరు గాయా లకు వెంకటయ్య నెల్లూరు కడప నందు చూపించుకుంటూ ఉండి 15. 11. 20 24వ తేదీన కడప రిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ చనిపోయినాడు. మంచాల వెంకటయ్య చనిపోవడానికి పైన చనిపోయిన ముద్దాయిలు కారణమని వాళ్ల తండ్రి అయిన చిన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సదరు కేసులో ముద్దాయిలను ఈ దినం అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు సిఐ రాజగోపాల్ ఎస్సై రవికుమార్ తెలిపారు.

లక్కిరెడ్డిపల్లి మండలాన్ని అభివృద్ధి చేయడమే మంత్రి ధ్యేయం

మండల యువ నాయకుడు యనమల మదన్ మోహన్

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : మండలంలోని ప్రధాన ప్రజా సమస్యలపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ అన్నారు. మండలంలో తాగునీటి సమస్యలతో బాధపడుతున్న అనేక గ్రామాలలో ఉచిత తాగునీటి బోర్లు ఏర్పాటు చేశారని, అనేక గ్రామాల్లో సి.సి రోడ్లు ఏర్పరిచి ప్రతి పల్లెకు రోడ్డు కనెక్టివిటీ పెంచారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలకు ప్రహరీ గోడలు సైతం నిర్మిస్తున్నారని, గత ప్రభుత్వం హయంలో గుంతలు పడిన రోడ్డులను సైతం మరమ్మతులు చేయిస్తున్నారని అన్నారు. స్కూల్‌కి వెళ్లే పిల్లల కోసం ప్రత్యేకంగా స్కూల్ బస్సు ఏర్పాటు చేసి వారికి సమయానికి బస్సులు నడుపుతున్నారన్నారు. వైద్యం, కరెంటు, త్రాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తున్నారన్నారు. రాయచోటి కడప జాతీయ రహదారిలోని గువ్వలచెరువు ఘాట్ ని టన్నెల్ నిర్మించేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. టిడిపి సభ్యత్వ పరంగా 8 వేల సభ్యత్వాలు ఇప్పటికే చేశామని రాయచోటి తాలూకాలో లక్కిరెడ్డిపల్లి మండలం మొదటి స్థానంలో ఉన్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డాక్టర్ సెల్ కార్యదర్శి డాక్టర్ షఫినాయక్, హేమంత్, మల్లికార్జున, మసూద్, డీలర్ అన్వర్, ముక్తార్ అహ్మద్, హరికృష్ణ, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర-సంబేపల్లి : సంబేపల్లి మండలంలో ఎస్సై భక్తవత్సలం బుధవారం తన సిబ్బందితో ముమ్మరంగా వాహనాలు తనిఖీ నిర్వహించారు వాహనాల రికార్డులను పరిశీలించారు రికార్డులు సరిగా లేని వాహనాలకు హెల్మెట్ ధరించని వారికి సుమారు పది వాహనాలకు జరిమానాల విధించామన్నారు. ఈ సందర్భంగా ఎస్సై భక్తవత్సలం మాట్లాడుతూ ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్టులను,టు వీలర్ వారు హెల్మెట్లను తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహన దారులు రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు మద్యం సేవించి వాహనాలు నడప రాదన్నారు భద్రతా నియమాలు పాటించడం వల్ల ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు వాహన తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మిట్స్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్‌లో యెన్.ఎస్.ఎస్ విభాగం, మిట్స్ కళాశాల యాజమాన్యం, ఎన్.టి.ఆర్ ట్రస్ట్, తిరుపతి ఆధ్వర్యం లో రక్త దాన శిభిరము కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్ మాట్లాడుతూ రక్త దానము చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత, అవసరం అన్నారు. రక్తదానం అనేది ఒకరి ప్రాణాలను రక్షించడంలో సహాయపడే గొప్పదానం. ఇదొక నిస్వార్థమైన చర్య, సమాజంలోని ప్రతి పౌరుడి బాధ్యత కూడా. రక్తదానం చేయడంలోనూ దాతలు సురక్షితమైన రక్తాన్నే దానం చేయాలి. అందువల్ల రక్తదానం చేసేందుకు అర్హులైన వారి సంఖ్య చాలా తక్కువ ఉంటుంది. కొందరు తాము రక్తదానం చేస్తే తమ ఆరోగ్యానికి ఏదైనా హాని ఉండొచ్చు అనే భయంతో వెనకడుగు వేస్తున్నారు. వాస్తవానికి రక్తదానం చేయడం వలన వారు వేరొకరికి ప్రాణం పోయడంలో సహాపడటమే కాకుండా రక్తదాతకు కూడా పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆయన అన్నారు. విద్యార్థులు ఎంతో ఆసక్తి తో ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు అని అన్నారు. సుమారు 160 మంది రక్త దానం చేసారు. ఈ కార్యక్రమము లో అడ్వైసర్ ఆర్, డి డాక్టర్ తులసీరామ్ నాయుడు, రవి, మల్లికార్జున, యెన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

మదనపల్లి టౌన్ బ్యాంకుకు రాష్ట్రస్థాయి గుర్తింపు తెచ్చిన ఘనత టీడీపీదే ..నాదెళ్ల విద్యాసాగర్

విశాలాంధ్ర-మదనపల్లె' : మదనపల్లి టౌన్ బ్యాంక్ స్థాపించబడి వందేళ్లు అవుతున్న సందర్భంగా... స్వర్ణోత్సవ సంబరాలను వైభవంగా నిర్వహిస్తామని నాదెండ్ల విద్యా సాగర్ పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే షాజహాన్ భాష కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ టౌన్ బ్యాంకు అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎంతగానో కృషి చేసిందని, రెండు పర్యాయములు చైర్మన్ గా టౌన్ బ్యాంకు రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చేందుకు పని చేశామని తెలిపారు. వారం రోజుల్లో జరగనున్న ఎన్నికలలో ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆశీస్సులతో పోటీ చేయుచున్న తెలుగుదేశం పార్టీ ప్యానల్ ను బలపరిచి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.సి.టీవీ రవి కాంత్, టౌన్ బ్యాంక్ సోము, కలకడ వేణుగోపాల్, నవీన్ చౌదరి,పనికర్ రెడ్డి,మహర్షి, పసుపు పొడి రవి, జోలపాళ్యం చిన్ని,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వగవంతం చేయండి

విశాలాంధ్ర-పీలేరు:హౌసింగ్లో మంజూరైన ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీడీవో శివశంకర్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్, గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 5077 ఇళ్లు మంజూరయ్యాయని, 1812 ఇళ్లు ఇప్పటి వరకు పూర్తి అయినట్లు తెలిపారు. 165 మోల్డింగ్ దశలో, 405 గోడల దశలో, 2250 గుణాంతాల దశ లో ఉన్నట్లు తెలిపారు. 424 ఇళ్లు ఇంకా మొదలు పెట్టలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ రమణ, ఈవోపీఆర్డీ లతీఫ్ఖన్, ఏపీఎం జవహార్ బాషా, జేఈ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

దారి స్థలం ఆక్రమణపై లబ్ధిదారుల నిరసన

విశాలాంధ్ర-పీలేరు :మండలంలోని ఏపీఐఐసీ లేఅవుట్ 1 హౌసింగ్ కాలనీ దారి స్థలం ఆక్రమణపై హౌసింగ్ లబ్ధిదారులు బుధవారం నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హౌసింగ్ లేపుల్లో మంజూరైన రోడ్డును కొందరు పెల్డింగ్ వేసి ఆక్రమించారని, సుమారు 300 ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలకు మెటీరియల్ తీసుకెళ్లాలంటే ట్రాక్టర్లు వెళ్లేందుకు వారి లేదని చెప్పారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

రహదారి భద్రతపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-మదనపల్లె: స్థానిక పుంగనూరు రోడ్డు లోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన పి దినేష్ చంద్ర మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మదనపల్లి, మాట్లాడుతూ ప్రతిరోజు రోడ్ యాక్సిడెంట్స్ వల్ల ఎన్నో మరణాలు సంభవిస్తున్నాయని దీనికి కారణం సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనం నడపడం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్ల అని చెప్పారు.అలాగే టి. శివలింగయ్య అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మదనపల్లి, మాట్లాడుతూ రోడ్డుపై అతివేగంగా వెళ్లడం వలన కూడా ఎన్నో మరణాలు సంభవిస్తున్నాయని రోడ్డుపై వెళ్లేటప్పుడు నిదానంగా వెళ్తూ గమ్యం చేరుకోవాలని చెప్పారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామలింగారెడ్డి మాట్లాడుతూ రహదారికి ఇరువైపులా నియమించిన సైన్ బోర్డ్స్ నియమాలను తప్పక పాటించి రోడ్డుపై మరణాల సంఖ్య తగ్గించాలని, అలాగే రోడ్డు దాటేటప్పుడు ఇరువైపుల చూసుకొని వెళ్లాలని, బైక్ పై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో బి శ్రీహరి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రిన్సిపల్ డాక్టర్ కే సతీష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై అరుణ్ కుమార్ రెడ్డి అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘన జీవామృతం నుంచి మంచి ఫలితాలు

విశాలాంధ్ర - గుర్రంకొండ: రైతు తమ పండించే పంటలపై ప్రభుత్వం కేటాయించిన భీమను చెల్లించి పంట నష్ట రుణాన్ని పొందాలని మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నడిమి రామాపురం సరిమడుగు గ్రామాలలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు అశోక్ రెడ్డి కృషి విజ్ఞాన కలిగి శాస్త్రవేత్త సోమశేఖర్ ఏవో రత్నమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రైతులకు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఘనజీవామృతం వాడటం వల్ల భూమిలో. సూక్ష్మజీవులను పెంచి పంటల అభివృద్ధికి సహకరించి మంచి అభివృద్ధి అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం పంట బీమా చెల్లించాల్సిన వరికి 126, వేరుశనగ 96,టమేటా 1600 ప్రీమియర్ చెల్లించి అగ్రికల్చర్ అధికారులకు సమర్పించాలన్నారు. అలాగే పంట సాగు చేసే రైతులు విత్తనాలకు ఎం45 కలిపి శుద్ధిచేసి వాడుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కరాటే పోటీలో విజయభారతి విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర -మదనపల్లె : కరాటే పోటీలలో విజయభారతి హైస్కూల్ విద్యార్థి ప్రతిభ చాటాడు. ఈ నెల 16వ తేది శనివారం తమిళనాడు రాష్ట్రం, ఊటీ అన్నా స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియంలో రైజింగ్ గోజు కరాటే స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2వ అంతర్జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ - 2024 పోటీల్లో మదనపల్లె విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి కే.చరణ్ తేజ -13ఏళ్ల కటా విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి సత్తా చాటాడు. ఈ సందర్భంగా బుధవారం విజయ భారతి హైస్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సేతు విద్యార్థి చరణ్ తేజను అభినందించారు. ప్రతిభతో పాటు పథకాలు సాధించినప్పుడే కరాటే విద్యార్థులకు తగిన గుర్తింపు వస్తుందన్నారు. చరణ్ తేజకు కరాటేలో శిక్షణ ఇస్తున్న మదనపల్లె యూత్ కరాటే క్లబ్ వ్యవస్థాపకులు ఏఆర్ సురేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన సారధ్యంలో ముమ్ముందు కరాటే ఆణిముత్యాలు వెలుగులోకి రావాలని ఆకాంక్షించారు.

వాలంటరీ వ్యవస్థపై మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి అవహేళన చేయడం తగదు

విశాలాంధ్ర- పీలేరు : వాలంటరీ వ్యవస్థ గురించి శాసన మండలి లో రాష్ట్రమంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి అవహేళన చేస్తు మాట్లాడడం తగదని సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాటలాడుతూ వైసీపీ ప్రభుత్వం 2023లో వాలంటరీ వ్యవస్థను కొనసాగించేందుకు జీవో తీసుకురాలేదని తెలిసినా కూడా ఎన్నికల సమయంలో వారి ఓట్ల కోసం వారిని మభ్య పెట్టే విధంగా మీకు 10000 ఇస్తాం మా ప్రభుత్వం వస్తే అందరికి న్యాయం చేస్తామని ఎందుకు చెప్పారని అన్నారు.ఈ కూటమి ప్రభుత్వం తీరు ఎరు దాటకముందు ఏరుమలన్న ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న అన్న చందంగా ఉందన్నారు.ఎన్నికల హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి -ఎంపీడీవో శివశంకర్

విశాలాంధ్ర- పీలేరు : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అలాగే గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సభ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎంపీడీవో శివ శంకర్ పేర్కొన్నారు బుధవారం స్థానిక గ్రంథాలయం కార్యాలయంలో విశిష్ట అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి పీలేరు గ్రామపంచాయతీ ఈవో గురు ప్రసాద్ మైంమెయిన్ స్కూల్ హెడ్మాస్టర్ సురేంద్ర నాథ్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా ఉన్నాయని విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకొనుటకు పుస్తకాలు చదవడం అలవాట్లు చేసుకోవాలని ఉద్భోధించారు. పుస్తక ప్రదర్శన చిత్రలేఖనం పోటీలు మ్యూజికల్ చైర్స్ వ్యాసరచన పోటీలు కవి సమ్మేళనాలు తదితర వివిధ కార్యక్రమాలు గ్రంథాలయ అధికారి అమర్నాథ్ ఆధ్వర్యంలో చేయడం పీలేరు గ్రంథాలయనీకె కలంకం తెచ్చారని తెలిపారు. అపంచాయతీ ఈవో మాట్లాడుతూ గ్రంథాలయానికి ఇవ్వవలసిన సెజ్ బకాయిలలో రెండు లక్షల రూపాయలు చెల్లించుటకు తాము సిద్ధంగా ఉన్నామని సభాముఖంగా తెలియజేశారు అలాగే పోటీ పరీక్షలకు నిరుద్యోగులకు సుమారు రూ.15 వేలు చేస్తే లేటెస్ట్ కంపిటేషన్ పుస్తకాలను గ్రంథాలయాలకు ఉచితంగా ఎస్ ఎల్ వి బుక్ షాప్ నిర్వాహకులు లోక సంజీవయ్య లోక అమర్నాథ్ అందజేయడం విశేషమని అన్నారు వారోత్సవాలలో కాకుండా అనునిత్యం పోటీ పరీక్షలకు విజ్ఞానాన్ని పెంపొందించుకొనుటకు అనునిత్యం ప్రతి ఒక్కరు గ్రంథాలయాలనికి వెళ్లి వివిధ పుస్తకాలను చదవడం ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవచ్చునని సూచించారు.

లారీ బోల్తా పడటంతో డ్రైవర్ కి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- పీలేరు : కె.వి.పల్లి మండలం, సొరకాయల పేట గ్రామం చిన్న గోరంట్ల పల్లి వంక వద్ద చిత్తూరు నుంచి లక్నో కు పోతున్న అమర్ రాజా బ్యాటరీ లారీ బోలా పడటంతో డ్రైవర్ సురేంద్ర (42) కి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పీలేరుఅర్బన్ సబ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. 108 అంబులెన్స్ సాయంతో స్థానికులు పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించినట్లు తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేసిన రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా గల భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో కడప ఎస్పీ గ్రౌండ్లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు అందజేసిన పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు రెడ్డెప్ప గారి శ్రీనివాస రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. క్రీడలు మనసికోల్లాసంతో పాటు, పిల్లలలో ఆలోచన శక్తిని, జట్టుగా ఎలా పని చేయాలో నేర్పిస్తాయన్నారు. తల్లి తండ్రులు అందరూ తమ పిల్లలు ప్రతిరోజు కాకపోయినా వారంలో రెండు రోజులైనా మైదానంలో క్రీడలు ఆడేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

26 దేశవ్యాప్త ఆందోళనను జయప్రదం చేయాలి

కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాల ను వ్యతిరేకిస్తూ 13 కేంద్ర కార్మిక సంఘాలు, 500 రైతు సంఘాలు సంయుక్తంగా జిల్లా కేంద్రాలలో నవంబరు 26 దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలు చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా కడపలో కళాక్షేత్రంనుంచి ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన ధర్నాకు పెద్ద సంఖ్యలో రైతులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఏఐటీయూసీ కార్యాలయం వద్ద కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భం గా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, రైతు సంఘాలు నాయకులు సుబ్బారెడ్డి, భాస్కర్, దస్తగిరి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ముందు దేశవ్యాప్తంగా కార్మికులు రైతులు పదేళ్ల క్రితం పెట్టిన 15 డిమాండ్లలో ఏ ఒక్క కోర్కెను మోడీ ప్రభుత్వ నెరవేర్చ లేదని విమర్శించారు. మధ్య తరగతి ప్రజలు పన్నులు చెల్లించ లేక పేదరికంలోకి జారుకుంటు న్నట్లు నివేదికలు తెలియజేస్తున్నా యని, రైతులు కార్మికులు మరింత పేదరికంలోకి నెట్టబడడానికి మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని తెలియజేశారు. నవంబర్ 26 కడపలో కళాక్షేత్రం నుంచి ఆర్డిఓ కార్యాలయం వద్ద జరిగే కార్మిక కర్షక ఐక్య ధర్నాలో పెద్దసంఖ్యలో నిరుద్యోగు లు, కార్మికులు, రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, సిఐటి యు జిల్లా అధ్యక్షులు జి వేణుగోపాల్, శ్రీనివాసులురెడ్డి ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా, నగర కార్యదర్శి మద్దిలేటి, సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య రైతు సంఘం నాయకులు మనోహర్ రెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి, భద్రయ్య, కొండయ్య ,పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

జోరందుకున్న టిడిపి సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-సుండుపల్లి: మండల కేంద్రంలోని సంత బజారు వీధిలో రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వ ర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శివరాం నాయుడు కార్యకర్తల ఇంటి దగ్గరికి వెళ్లి సభ్యత్వ నమోదు చేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మండలంలో సభ్యత్వ నమోదు అధిక సంఖ్యలో చేయాలని కార్యకర్తలకు అభిమానులకు పిలుపునివ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ మహమ్మద్ గౌస్. మండల తెలుగు యువత అధ్యక్షుడు సురేష్ నాయుడు, ఖాదర్ బాషా. ఫరూక్.పవన్ కుమార్. పనింద్ర పాల్గొన్నారు.

గుత్తి లక్ష్మిదేవి నేత్రదానం

విశాలాంధ్ర- పులివెందుల: మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లి గ్రామా నికి చెందిన గుత్తి లక్ష్మీదేవి బుధవారం మరణించడం తో ఆమె భర్త జోగయ్య, కుమారులు ఆర్ టీ సి కంట్రోలర్ ఆదినారాయణ ఆచారి, వెంగముని, కోడళ్ళు రాధామణి, అరుణ, మనవడు యతీశ్వర, అన్వేష్, మానవరాలు మౌనిక లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి ఇంటికి వెళ్ళి, పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ చూపు కోల్పోయిన వారికి చూపు ఇచ్చే నేత్రదానం ప్రతి ఒక్కరు ప్రోత్సాహించాలని,మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే కళ్ళు దానం చేయడం ద్వారా ఈ ప్రపంచాన్ని చూడలేక అవస్థలుపడుతున్న అంధులకు ఇవ్వడం జరుగు తుంది. కావున బంధువులు లేదా సన్నిహితులు మరణించిన అనంతరం కుటుంబ సభ్యులు నేత్ర దానానికి అంగీకరించి 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇవ్వవలసినదిగా ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదా నం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

రైతులు అంతర్ పంటల సాగుపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర -రైల్వేకోడూరు: వ్యవసాయ రైతులు అంతర్ పంటల సాగుపై దృష్టి సారించా లని మండల వ్యవసాయ అధికారి జి సుధాకర్ పేర్కొన్నారు.బుధవారం రెడ్డివారిపల్లి, బయనపల్లి (యర్రమిట్ట) గ్రామాలలో చేపట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అంతర్ పంటలు సాగు చేయడం వలన లాభాలు వస్తాయన్నారు.మార్కెట్ లో ఒడుదుడుకులు ఉన్న నష్టాలు లేకుండా బయట పడవచ్చున్నారు.ప్రతి రైతు పంట మార్పిడి చేపట్టాలన్నారు. ఉద్యానశాఖ అధికారి ఎం వెంకటభాస్కర్ మాట్లాడుతూ రబీ సీజన్ నుండి రైతులు పంటల బీమా ప్రీమియం చెల్లించి చెల్లించి భీమా సదుపాయం పొందాలన్నారు.వరి, వేరుశనగ, టమోటా పంటలకు 2024-25 వరకు రబీ సీజన్ భీమా వర్తిస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో సువేన్ కంపెనీ జనరల్ మేనేజర్ కొండారెడ్డి, విహెచ్‌వి తులసి, లక్ష్మినారాయణ,ఐసిఆర్ పి మారె చంగల్ రాయులు, మోడల్ మేకర్ కొటం జయమ్మ, పశుసంవర్ధకశాఖ సిబ్బంది, మార్కెటింగ్ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దు

విశాలాంధ్ర -బద్వేలు : పట్టణంలోని పోరుమామిళ్ళ రోడ్డు నందు గల మార్కెట్ దగ్గర వ్యాపారస్తులు ,తోపుడు బండ్ల వ్యాపారస్తులు రోడ్డుకు అడ్డంగా వ్యాపార కార్యకలాపాలు సాగించడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందనీ సిఐ రాజగోపాల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి తెలిపారు. బుధవారం మార్కెట్ బయట ప్రాంతాన్ని బద్వేల్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సబ్ ఇన్స్పెక్టర్ రవికుమార్ సిబ్బందితో కలిసి కమీషనర్ సందర్శించారు.ఈ సందర్భంగా అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రేపు సాయంత్రం లోపు రోడ్డుకు వైపుకు వచ్చే విధంగా ఆక్రమించిన తాత్కాలిక నిర్మాణాలు వారే స్వచ్ఛందంగా తొలగించుకోవలెను. లేనియెడల పురపాలక సిబ్బంది ద్వారా తొలగించడం జరుగుతుం దని రైతులు, మార్కెట్ బయట వ్యాపార కార్యకలాపాలు రాత్రి 9:00 దాటిన తరువాత మాత్రమే కొనసాగించ వలెనని వ్యాపార కార్యకలాపాలు చేసే చోట గానీ, పరిసరప్రాంతాలు గానీ అపరిశుభ్రం చేయరాదని కమీష నర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు బద్వేల్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ సబ్ ఇన్స్పె క్టర్లు సత్య నారాయణ ,రవికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక శాఖ గ్రంథాలయంలో కొనసాగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల నేపథ్యంలో బుధవారం విద్యార్థినీ విద్యా ర్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఖోఖో పోటీలను నిర్వహించారు. పోటీల విజేతలకు ఈ సందర్భంగా బహుమతు లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు ఉమా దేవి, పాఠకులు పాల్గొన్నారు.

గిరిజన కార్పోరేషన్ డైరెక్టరుకు సన్మానం

విశాలాంధ్ర-వేంపల్లి: గిరిజన కార్పోరే షన్ రాష్ట్ర డైరెక్టరు మేదర రవి కుమార్‌కు ఘన సన్మానం లభించింది. వేంపల్లెకు చెందిన రవికుమార్‌కు కార్పొరేషన్ నామినేటెడ్ పదవుల్లో డైరెక్టరుగా టిడిపి నియమించింది. ఈ క్రమంలో బుధవారం ఆయన స్వగృహంలో టిడిపి నాయకులు మాజీ ఎంపీటీసీ జివి రమణ, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, డాక్టర్ జివి సుబ్బారెడ్డి, కావలి భానుకిరణ్‌రాయల్, ఇడుపుల పాయ యూనిట్ ఇన్‌చార్జి పోతిరెడ్డి శివ, కోనేటి మహేష్, కరిముల్లా, పురుషోత్తంరెడ్డి తదితరులు సన్మానిం చారు. గిరిజనులు ఆర్థికంగా సామాజి కంగా ఎదిగేందుకు తన వంత సహకా రం అందిస్తానని రవికుమార్ ఈ సందర్భంగా వెల్లడించారు.

రైతులకు నూతన వ్యవసాయ ఉత్పత్తులు

విశాలాంధ్ర-పులివెందుల: శివశక్తి గ్రూప్ కంపెనీ ద్వారా రైతులకు నూతన వ్యవసాయ ఉత్పత్తులను అందిస్తామని ఆ సంస్థ చైర్మన్ నందిగం శ్రీనివాసరావు అన్నారు. పులివెందుల పట్టణంలో బుధవారం శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీ ఒకటైన పుష్పల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్‌లేట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివశక్తి గ్రూపు వారు 29 సంవత్సరాలుగా నాణ్యమైన సేంద్రీయ, జీవన ఎరువులు, ఆగ్రో కెమికల్స్ వంటి అద్భుతమైన ఉత్పత్తులను రైతులకు అందిస్తూ రైతుల పురోభివృద్ధికి , ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుం దన్నారు. ఈ ప్రాంత రైతులకు నూతన వ్యవసాయపై ఎంతో శ్రద్ధ ఉందని, అందుకు కొత్త ప్రయోగాలకు ఇక్కడి రైతులు ముందుంటా రన్నారు. పరిసరాల గ్రామాలలో ఉద్యాన, వ్యవసాయం బాగా అభివృద్ధి చెందిందన్నారు. అలాగే సంస్థ కూడా నూతన టెక్నాలజీ నాణ్యమైన నూతన వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు అందిస్తామ న్నారు. పంటలను ఆశించే చీడపీడలను అరికట్టేందుకు అవసరమైన విషయాలను తెలుపుటకు మా అబుల్‌టేల్ నందు ఆఫీసర్స్‌ను , రైతుల పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు నివారణ చర్యలను తెలియజేస్తారని మేనేజర్ హరీష్‌బాబు అన్నారు. ఇక్కడ తొలిసారిగా శివశక్తి గ్రూప్ ఆఫ్ కెంపెనీ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కంపెనీ వైస్ ప్రెసిడెంటు శర్మ, జనరల్ మేనేజరు శివసాగర్‌బాబు, రజినల్ మేనేజరు రాజశేఖర్, మేనేజరు సురేష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

కడపజిల్లా కడప సిటి, కమలాపురం, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, బి.కోడూరు, పులివెందుల రూరల్, లింగాల, జమ్మల మడుగు రూరల్, దువ్వూరు, సింహాద్రిపురం.

అన్నమయ్యజిల్లా రాయచోటి రూరల్, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేలు, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9985589444